ఇవ్వటానికి నిమిత్తం అవుతుంది. సర్వుల శుభ సంకల్పం ఆ ఆత్మలలో కూడా శుభకార్యం చేసే సంకల్పాన్ని ఉత్పన్నం చేస్తుంది. ఈ విధిని ఇప్పటి నుండి ఉపయోగించండి. అందరి యొక్క శుభ సంకల్పాన్ని ఆహుతి చేసినప్పుడే ఇంత గొప్ప కార్యం సఫలం అవుతుంది. అర్థమైందా? బాప్‌దాదా వీరందరి కోసం చెప్తున్నారు. ఏ ఒక్కరూ వంచితం అవ్వకూడదు. మీరందరూ అయితే సంపన్నంగా అయిపోయారు కదా! మంచిది.

ఈవిధంగా శ్రేష్ఠ వ్యాపారం చేసే శ్రేష్ఠ వ్యాపారస్తులకి, సదా రత్నాలతో పాలింపబడేవారు మరియు ఆడుకునేవారికి, మాస్టర్ రత్నాగరులకి, బాబా యొక్క అతి స్నేహీ, సదా సహయోగి, గారభమైన వారికి, గ్రహించే నేత్రం గలవారికి, సదా సేవాధారులకి, సదా నా బాబా అనే పాట పాడేవారికి, విశేషాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం తండ్రి మరియు పిల్లలు కలుసుకునే యుగం ...... 5-12-83

సర్వుల హితకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు అందరూ కలయిక యొక్క మేళా జరుపుకోవటానికి వచ్చారు. ఇదే తండ్రి మరియు పిల్లల యొక్క మధుర కలయిక యొక్క మేళా. ఈ కలయిక యొక్క మేళా కోసం అనేకాత్మలు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూ కూడా అంతులేనిది, అసంభవం లేదా కష్టం అంటూ ఎదురుచూడటంలోనే ఉన్నారు. ఎప్పుడో అవుతుంది అనే ఆశతో నడుస్తూ వచ్చారు మరియు ఇప్పుడు కూడా నడుస్తున్నారు. అలాగే ఇతరాత్మలు కూడా ఎప్పుడు అవుతుంది. ఎప్పుడో వస్తారు. ఎప్పుడో కలుసుకుంటారు అనే వియోగం యొక్క పాట పాడుతున్నారు. వారు అందరూ ఎప్పుడో అనేవారు మరి వీరందరూ ఇప్పుడే అనేవారు. వారు వియోగులు, మీరు సహజయోగులు. సెకనులో కలయిక యొక్క అనుభవం చేసుకునేవారు. ఇప్పుడు కూడా ఎవరైనా మిమ్మల్ని బాబాతో కలయిక ఎప్పుడు మరియు ఎంత సమయంలో జరుగుతుంది అంటే మీరందరూ ఏమి చెప్తారు? నిశ్చయం మరియు ఉల్లాసంతో చెప్తారు తండ్రితో కలయిక పిల్లలకు ఎప్పుడూ కష్టం కాదు. సహజంగా మరియు సదా కలుసుకోవచ్చు. సంగమయుగం అంటేనే తండ్రి మరియు పిల్లలు కలుసుకునే యుగం. నిరంతరం కలయికలోనే ఉంటున్నారు కదా! ఇదే మేళా. మేళా అంటే కలయిక. మీరు చాలా నషాతో చెప్తారు. మీరు అయితే కలుసుకోవాలి అంటారు. కానీ మేము సదా బాబా తోడుని అంటే బాబాతోనే తింటున్నాం, త్రాగుతున్నాం, నడుస్తున్నాం, ఆడుకుంటున్నాం, పాలింపబడుతున్నాం అని. అంత నషా ఉంటుందా? బయటవారు అడుగుతారు పరమాత్మ తండ్రితో స్నేహం ఎలా చేయాలని. మనస్సు ఎలా లగ్నం చేయాలని. కానీ మీరందరి మనస్సుల నుండి ఇదే మాట వస్తుంది "మనస్సు ఎలా లగ్నం చేయాలో వదిలేయండి, మనసే బాబాదైపోయింది". మనస్సు ఎలా లగ్నం చేయాలి అంటున్నారు? అది ఏమైనా మీ మనసా? మనస్సు బాబాకి ఇచ్చేసారు అంటే ఎవరిది? మీదా లేక బాబాదా? మనసే బాబాదైనప్పుడు మనస్సు ఎలా లగ్నం చేయాలి అనే ప్రశ్న రాదు. ఎలా ప్రేమించాలి అనే ప్రశ్నే రాదు. ఎందుకంటే సదా లవలీనంగా ఉంటారు. ప్రేమ స్వరూపంగా అయిపోయారు. రోజంతా ఏమి అనుభవం


Created by Universal Document Converter

చేసుకుంటున్నారు? ప్రేమ యొక్క సుఖం యొక్క, శాంతి యొక్క, శక్తి యొక్క అలలు పొంగుతున్నాయి కదా? ఎంతెంతగా జ్ఞాన సూర్యుని కిరణాలు లేదా ప్రకాశం పెరుగుతాయో అంతంతగానే ఎక్కువ ప్రేమ యొక్క అలలు కూడా పొంగుతాయి. అమృతవేళ జ్ఞాన సూర్యుని జ్ఞాన మురళి ఏమి చేస్తుంది? చాలా అలలు పొంగుతాయి కదా! అందరూ అనుభవీలే కదా! జ్ఞానం యొక్క, ప్రేమ యొక్క, సుఖం యొక్క, శాంతి యొక్క, శక్తి యొక్క అలలు పొంగుతాయి. మరియు ఆ అలల్లో మునిగిపోతారు. ఈ అలౌకిక వారసత్వం పొందారు కదా! ఇదే బ్రాహ్మణ జీవితం. అలల్లో లీనం అయిపోతూ, అయిపోతూ సాగరుని సమానంగా అయిపోతారు. ఇలా మేళా జరుపుకుంటూ ఉన్నారా? లేక ఇప్పుడు జరుపుకోవటానికి వచ్చారా? బ్రాహ్మణులుగా అయ్యి సాగరునిలో లీనం అయిపోయే అనుభవం చేసుకోకపోతే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత ఏమిటి? ఈ విశేషతనే వారసత్వం పొందటం అంటారు. మొత్తం విశ్వంలోని బ్రాహ్మణులు ఈ అలౌకిక ప్రాప్తి యొక్క అనుభవానికి ఛాత్రకులుగా ఉన్నారు. ఇప్పుడు కూడా ఛాత్రకులు అయిన పిల్లలందరూ బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. బాప్‌దాదా ముందు బేహద్ హాల్ ఉంది. ఈ హాలులోకి అందరూ రాలేరు. పిల్లలందరూ దుర్బిణీ తెచ్చుకుని కూర్చున్నారు. సాకారంలో కూడా దూరదృశ్యాలు దగ్గరగా చూసే అనుభవంలో బాప్‌దాదా కూడా పిల్లల యొక్క సహజ శ్రేష్ఠ సర్వప్రాప్తిని చూసి హర్షిస్తున్నారు. మీరందరూ కూడా అంతగా హర్షితం అవుతున్నారా లేక ఒక్కొక్కసారి హర్షితంగా, ఒక్కొక్కసారి మాయకి ఆకర్షితం అయిపోతున్నారా? మాయ యొక్క చింతలో ఉండటం లేదు కదా? చింత ఊబిలో పడేస్తుంది. ఇప్పుడు అయితే అందరూ ఊబి నుండి బయటకు వచ్చి హృదయసింహాసనాధికారులుగా అయ్యారు కదా? ఆలోచించండి ఎక్కడ ఊబి? ఎక్కడ హృదయసింహాసనం? ఏది ఇష్టం? అరవటమా లేక సింహాసనం ఎక్కి కూర్చోవటమా? సింహాసనం ఇష్టం. మరలా ఎందుకు ఊబి వైపుకి వెళ్ళిపోతున్నారు? ఊబికి సమీపంగా వెళ్ళటంతోనే ఆ ఊబి దూరం నుండే ఆకర్షించు కుంటుంది. క్రొత్తవారిగా భావించి వచ్చారా లేక కల్ప కల్పాల యొక్క అధికారిగా భావించి వచ్చారా? క్రొత్తవారు వచ్చారు కదా. పరిచయానికి క్రొత్తవారు కానీ గ్రహించటంలో క్రొత్తవారు కాదు కదా. క్రొత్తవారిగా అయ్యి గ్రహించడానికి అయితే రాలేదు కదా. గ్రహించేటటువంటి మూడవనేత్రం లభించిందా లేక ఇప్పుడు పొందటానికి వచ్చారా? వచ్చినటువంటి పిల్లలందరికీ బ్రాహ్మణ జన్మ యొక్క బహుమతి జన్మదినమున లభించింది. లేదా ఇక్కడ జన్మదినం జరుపుకోవడానికి వచ్చారా. జన్మదిన కానుకగా బాబా ద్వారా మూడవనేత్రం లభించింది. బాబాని గ్రహించే నేత్రం లభిస్తుంది. జన్మ తీసుకుంటూనే నేత్రం లభిస్తూనే అందరి నోటి నుండి మొదట ఏమి మాట వచ్చింది? బాబాని గ్రహించారు కనుకనే బాబా అన్నారు కదా. అందరికీ జన్మదినకానుక లభించిందా లేక ఎవరైనా మిగిలిపోయారా. అందరికీ లభించింది కదా. కానుకని సదా జాగ్రత్తగా ఉంచుకుంటారు. బాప్‌దాదాకి అయితే పిల్లలందరూ ఒకరికంటే ఒకరు ప్రియం. మంచిది.

ఈవిధంగా సర్వ అధికారి ఆత్మలకు. సదాసాగరం యొక్క రకరకాల అలలలో తేలియాడు తున్నట్లుగా అనుభవీమూర్తులకి సదా హృదయ సింహాసనాధికారి పిల్లలకు సదా కలయిక యొక్క మేళా జరుపుకునేవారికి, శ్రేష్ఠాత్మలకు, మరియు దేశవిదేశాల యొక్క దుర్బిణి తీసుకున్న పిల్లలకు, విశ్వం యొక్క అమాయక పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు. సర్వాత్మలకి స్నేహం లేదా స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు వారసులకి నమస్తే.

Created by Universal Document Converter